మహబూబాబాద్ రూరల్: బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో పార్టీ జెండా ఆవిష్కరణలో మాజీ మంత్రి సత్యవతిరాథోడ్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత

మహబూబాబాద్ రూరల్: అమనగల్‌లో బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్

ఇనుగుర్తి: రజతోత్సవ సభకు వెళ్లే నాయకులతో మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ సతీమణి సీతామహాలక్ష్మి

చిన్నగూడూర్ : ఉగ్గంపల్లిలో బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

ఊరూరా రజతోత్సాహం

- బీఆర్ఎస్ జెండాల ఆవిష్కరణ
- జిల్లా వ్యాప్తంగా కేక్‌లు కట్ చేసి.. పటాకులు కాల్చి సంబురాలు
- ఎల్కతుర్తి సభకు పెద్ద సంఖ్యలో తరలిన శ్రేణులు

శ్రేణుల డాన్స్

నెల్లికుదురు: సభకు వెళ్లే బస్సును మునిగలవీడులో జెండా ఊపి ప్రారంభిస్తున్న పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత

మహబూబాబాద్ రూరల్: ఎల్కతుర్తికి వెళ్లే బస్సులను జెండా ఊపి ప్రారంభిస్తున్న మాజీ మంత్రి సత్యవతిరాథోడ్, శంకర్‌నాయక్

బయ్యారం: సభకు వెళ్తున్న బస్సులను జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే హరిప్రియానాయక్

పెద్దవంగర: పార్టీ ఆవిర్భావ వేడుకల్లో శ్రేణులు

గూడూరు: బస్సులో బయల్దేరిన బీఆర్ఎస్ నాయకులు

మహబూబాబాద్ రూరల్/ నెల్లికుదురు/ కేసముద్రం/ గూడూరు/ నర్సింహులపేట/ మరిపెడ/ ఇనుగుర్తి/ దంతాలపల్లి/ బయ్యారం/ డోర్నకల్/ తొర్రూరు/ పెద్దవంగర/ చిన్నగూడూర్ /కొత్తగూడ/ గార్ల, ఏప్రిల్ 27 : భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ ఆవిర్భావ వేడుకలు ఆదివారం జిల్లాలో ఊరూరా ఘనంగా జరిగాయి. నాయకులు పల్లెలు, తండాలు, పట్టణాల్లో పండుగ వాతావరణంలో బీఆర్ఎస్ గద్దెలపై పార్టీ జెండాను ఎగురవేశారు. కేక్‌లు కట్ చేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. డీజేలతో డాన్స్‌లు చేస్తూ ర్యాలీలు తీశారు. తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాలలు వేశారు. పార్టీ శ్రేణులు 'జై తెలంగాణ.. జై కేసీఆర్' నినాదాలు చేశారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా కూడా నినాదాలు హోరెత్తాయి. అనంతరం ఎల్కతుర్తిలోని రజతోత్సవ సభకు ఉత్సాహంగా తరలారు.

మహబూబాబాద్‌లోని పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్‌తో కలిసి పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత పార్టీ జెండాను ఆవిష్కరించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మానుకోట పట్టణంలోని నర్సంపేట క్రాస్ రోడ్ వద్ద ఎల్కతుర్తి బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వెళ్తున్న బస్సులను జెండా ఊపి పంపించారు. పార్టీ నాయకులు, మార్నేని వెంకన్న, పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, మహబూబ్‌పాషా, రఘు, తేళ్ల శ్రీను పాల్గొన్నారు. మహబూబాబాద్ మండలం అమనగల్, కంబాలపల్లి, బలరాంతండా, సంద్రాళ్లగూడెం గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ జెండాను మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ఆవిష్కరించారు. పార్టీ నాయకులు లునావత్ అశోక్ నాయక్, ఉప్పలయ్య, హరి, సురేష్, లక్ష్మణ్, వెంకన్న, రాము పాల్గొన్నారు.

నెల్లికుదురు మండలం మునిగలవీడు వద్ద బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత, నెల్లికుదురు క్రాస్ రోడ్డు వద్ద మానుకోట మాజీ ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ సీతామహాలక్ష్మి సభకు వెళ్లే వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పరుపాటి వెంకట్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వెన్నాకుల శ్రీనివాస్, గొట్టిముక్కుల ఆధిరెడ్డి, పుల రామచంద్రు, మాన్‌సింగ్, కొమ్ము అనిల్, మంద అశోక్, నల్లానీ నవీన్‌రావు, ప్రవీణ్‌రావు, మధుకర్, వినోద్‌రెడ్డి, చిర్ర శ్రీను, పెరుమాండ్ల ఉపేందర్, రవి, మహేశ్, గంగాధర్ పాల్గొన్నారు.

కేసముద్రం మండలం నుంచి బస్సులు, డీసీఎంలు, టాటా ఏస్‌లతోపాటు బైక్‌లపై పెద్ద సంఖ్యలో ఎల్కతుర్తి బహిరంగ సభకు తరలివెళ్లారు. కొందరు గోల్కొండ ఎక్స్‌ప్రెస్ రైల్‌లోనూ వెళ్లారు. వారిలో నాయకులు నీలం దుర్గేశ్, రావుల శ్రీనాథ్‌రెడ్డి, ఊకంటి యాకుబ్‌రెడ్డి, నజీర్ అహ్మద్, కముటం శ్రీనివాస్, గుగులోత్ వీరూనాయక్, సట్ల శ్రీనివాస్, పురం రాజమణి, కొండ్రెడ్డి రవీందర్‌రెడ్డి, ఘనపాపరు రమేశ్, పనికర కొంరయ్య, సట్ల వెంకన్న, గందసిరి సోమన్న, ముత్యాల శివకుమార్, కొండపల్లి రాఖేశ్‌రెడ్డి, తరాల విజయ్, ఎన్నమల ప్రభాకర్ ఉన్నారు.

పార్టీ గూడూరు మండల శాఖ అధ్యక్షుడు వేం వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యనాయకులు మాజీ జడ్పీటీసీ ఎండీ ఖాసీం, నూకల సురేందర్, జలగం సంపత్‌రావు, వేణుమాధవరెడ్డి, కోడి రవి, బోడ కిషన్, ఎండీ రహీం, ఏదునూరి వెంకన్న, దేశిడి మన్మోహన్‌రెడ్డి, కఠారిసింగ్, మోహన్, భూక్య సురేష్, మండల కుమార్, స్టాలిన్ తదితరులు పలు వాహనాల్లో ఎల్కతుర్తికి తరలి వెళ్లారు. కొందరు సొంత వాహనాలు సమకూర్చుకొని వెళ్లారు.

నర్సింహులపేట మండలంలోని అన్ని గ్రామాలు, తండాల్లో బీఆర్ఎస్ జెండాలు ఎగురవేసి సంబురాలు జరుపుకున్నారు. బీఆర్ఎస్ జెండాలు పట్టుకుని ర్యాలీలు తీశారు. అనంతరం హనుమకొండ ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ సభకు తరలివెళ్లారు.

మరిపెడ మండలంలోని గ్రామాలతోపాటు పురపాలక సంఘం పరిధిలోని వార్డుల్లో బీఆర్ఎస్ పార్టీ జెండాలు ఎగురవేసి ఎల్కతుర్తి సభకు వాహనాల్లో తరలారు. వారిలో పానుగోతు వెంకన్న, పురపాలక సంఘం మైనార్టీ అధ్యక్షుడు లతీఫ్, బోడ రెడ్యా, బోడ వీరన్న, కేలోత్ వస్రాం, రాంకోటి, బోడ భాస్కర్, బోడ శ్రీను, మల్సూర్, బయ్య భిక్షం, మధు, ఉప్పలయ్య, గంధసిరి కృష్ణ, మహిపాల్‌రెడ్డి, అశోక్‌రెడ్డి వెళ్లారు.

ఇనుగుర్తి మండలం చిన్ననాగారంలో మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ సతీమణి సీతామహాలక్ష్మి జెండా ఊపి సభకు పంపారు. తొర్రూరు ఏఎంసీ మాజీ వైస్‌చైర్మన్ కసిరబోయిన విజయ్ యాదవ్, యూత్ డివిజన్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ గ్రామ అధ్యక్షులు మద్దెల సుధాకర్, తమల్ల చంద్రయ్య, ముత్యాల యాకయ్య, చిర్రగోని యాకమూర్తి, నామాల మహేశ్, బైరు కొమురయ్య, వడపెల్లి కొండయ్య, బొబ్బల ముత్తయ్య, బైరు భద్రయ్య, మునిగంటి కుమార్, భూక్య లచ్చునాయక్, చెడుపాక యాకుబ్, యూత్ నాయకులు వడపెల్లి సందీప్, బైరు వినయ్‌గౌడ్, ఉడుత అనిల్‌యాదవ్, వరిపెల్లి మహేశ్, గుర్రం రాజేశ్, ఐనాల కిరణ్ పాల్గొన్నారు.

దంతాలపల్లి మండలంలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలో పార్టీ జెండాను డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ ఆధ్వర్యంలో పార్టీ మండల అధ్యక్షుడు ధర్మారపు వేణు ఆవిష్కరించారు. అనంతరం మండల కేంద్రంలో సభకు వెళ్తున్న వాహనాలను డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ జెండా ఊపి ప్రారంభించారు. పార్టీ మండల అధ్యక్షుడు వేణు, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, గౌతమ్‌రెడ్డి, కిసోర్‌కుమార్, సురేష్, వెంకన్న, చంద్రశేఖర్, కిసాన్, యూత్ అధ్యక్షుడు కిశోర్‌కుమార్, నాయకులు వొలాద్రి మల్లారెడ్డి, నాయిని శ్రీనివాస్‌రెడ్డి, గౌతమ్‌రెడ్డి, సురేష్, కిసాన్‌నాయక్, వెంకన్న, నర్సయ్య, శ్రావణ్, వెంకన్న పాల్గొన్నారు.

బయ్యారం మండలంలోని గ్రామాల్లో పార్టీ జెండా విష్కరణల తర్వాత మండల కేంద్రానికి వాహనాల్లో చేరుకున్న కార్యకర్తలు, నాయకులు రామాలయం సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ వద్దకు ర్యాలీగా చేరుకున్నారు. బస్టాండ్ సెంటర్‌లో బీఆర్ఎస్ జెండాను ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆవిష్కరించారు. మాజీ ఎమ్మెల్యే హరిప్రియానాయక్, బీఆర్ఎస్ నాయకులు దింగిగల రాజేందర్, సంజీవ్‌నాయక్, మండల అధ్యక్షుడు తాతా గణేశ్ పాల్గొన్నారు. జెండా ఊపి బస్సులు ప్రారంభించి, అందులోనే సభకు తరలారు.

డోర్నకల్ గాంధీ సెంటర్‌లో బీఆర్ఎస్ పార్టీ జెండాను పీఏసీఎస్ చైర్మన్ చేరెడ్డి భిక్షంరెడ్డి ఆవిష్కరించారు. పటాకులు కాల్చి సంబురాలు జరిపారు. అనంతరం పలు వాహనాల్లో ఎల్కతుర్తి సభకు తరలారు. మహబూబాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కత్తెరసాల విద్యా సాగర్, మాజీ ఎంపీపీ ధరంసోత్ బాలూ నాయక్, మాజీ వార్డు కౌన్సిలర్లు పోటు జనార్ధన్, బోరగళ్ల శరత్ బాబు, కొండేటి హేమచంద్రశేఖర్, నాయకులు రాయల వెంకటేశ్వర్లు, మన్యు పాట్టి, కాలా యశోధర్ జైన్, కొత్త వీరన్న, కందుల మధు, సాధనాల రాము, బొర్ర శ్రీను, రాజేశ్, రామ్మూర్తి పాల్గొన్నారు.

తొర్రూరులోని పార్టీ కార్యాలయంలో గులాబీ జెండాను ఆవిష్కరించిన తర్వాత నాయకులు ఎల్కతుర్తి సభకు పలు వాహనాల్లో బయల్దేరారు. పార్టీ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, మాజీ జడ్పీటీసీ మంగలపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ తూర్పాటి అంజయ్య, పట్టణ అధ్యక్షులు బిందు శ్రీనివాస్, శ్రీనివాస్, పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ.ప్రదీప్‌రెడ్డి, పార్టీ కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు, పార్టీ సీనియర్ నాయకులు ఎన్నమనేని శ్రీనివాసరావు, మనిరాజు, తుర్పటి రవి, శంకర్, జైసింగ్, ఎస్‌కే అంకూస్, కాలునాయక్, రాయేశెట్టి వెంకన్న, జాటోత్ స్వామి, భాస్కర్, సోమలింగం, డిష్ శ్రీనివాస్, ఎల్పుకొండ రమేశ్ పాల్గొన్నారు.

పెద్దవంగర మండలంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి సభకు తరలివెళ్లారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు ఐలయ్య, సంజయ్, దేవస్థాన మాజీ చైర్మన్ రామచంద్రయ్యశర్మ, పార్టీ మండల మాజీ అధ్యక్షులు యాదగిరిరావు, సోమనర్సింహారెడ్డి, సుధీర్‌కుమార్, రాము, వెంకన్న, పూర్ణచందర్, కృష్ణమూర్తి, వీరన్న యాదవ్, గంగాధర్ యాదవ్, శ్రీనివాస్, విజయ, హరీశ్ యాదవ్, భిక్షపతి పాల్గొన్నారు.

చిన్నగూడూరు మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ఉగ్గంపల్లిలో డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. మండలంలోని పలు గ్రామాల్లోనూ గులాబీ జెండాలు ఆవిష్కరించి ఎల్కతుర్తి సభకు తరలివెళ్లారు. నాయకులు రామ్‌సింగ్, అయూబ్‌పాషా, ధారాసింగ్, చెన్నారెడ్డి, కొమురెల్లి ఉన్నారు.

కొత్తగూడ మండల కేంద్రంలో ప్రొఫెసర్ బియ్యాల జనార్ధన్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎల్కతుర్తి బహిరంగ సభకు బయల్దేరారు. ఓడీసీఎంఎస్ వైస్ చైర్మన్ దేశిడి శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు, నెహ్రూ, కాసర్ల సాంబయ్య, తేజావత్ మురళి, రామన్న, ఇర్ప సూరయ్య, ఈసం సమ్మయ్య, ఈసం కాంతమ్మస్వామి పాల్గొన్నారు.

గార్ల: మండలం నుంచి భారీ సంఖ్యలో ఎల్కతుర్తి రజతోత్సవ సభకు తరలారు. గ్రామ పంచాయతీల వారీగా బస్సులను ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ ఆధ్వర్యంలో సుమారుగా పెద్ద సంఖ్యలో వెళారు. మాజీ ఎంపీటీసీ శీలంశెట్టి రమేశ్, బీఆర్ఎస్ నాయకులు పానుగంటి రాధాకృష్ణ, గాజుల గణేశ్, మీగడ శ్రీనివాస్, నాగయ్య, ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

మరిపెడ : గిరిపురం నుంచి బయల్దేరిన నాయకులు

కేసముద్రం: తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

కేసముద్రం: పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న నాయకుడు వీరూనాయక్

నర్సింహులపేట: పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మరిపెడ : పట్టణంలో బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తున్న వెంకన్న

ఇనుగుర్తి: చిన్ననాగారంలో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరిస్తున్న పార్టీ గ్రామ అధ్యక్షుడు మద్దెల సుధాకర్

దంతాలపల్లి: వరంగల్ రజతోత్సవ సభకు వెళ్తున్న వాహనాలను జెండా ఊపి ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

డోర్నకల్: పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ చేరెడ్డి భిక్షంరెడ్డి

కొత్తగూడ: సభకు బయల్దేరుతూ జై కొడుతున్న బీఆర్ఎస్ నాయకులు

పెద్దవంగర: పార్టీ కార్యాలయంలో జెండావిష్కరణలో నాయకులు

దంతాలపల్లి: పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న మండల అధ్యక్షుడు వేణు

నెల్లికుదురు: మదనతుర్తిలో జెండా ఆవిష్కరిస్తున్న మంద అశోక్

తొర్రూరు: పార్టీ ఆవిర్భావ వేడుకల్లో నాయకులు

గార్ల: సభకు తరలి వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

చిన్నగూడూర్ : జెండా ఆవిష్కరిస్తున్న పార్టీ మండల అధ్యక్షుడు రాంసింగ్

నెల్లికుదురు: క్రాస్ రోడ్డు వద్ద సభకు వెళ్లే బస్సును ప్రారంభిస్తున్న సీతామహాలక్ష్మి

డోర్నకల్: హున్య తండా నుంచి ఎల్కతుర్తి సభకు బయల్దేరుతున్న బీఆర్ఎస్ నాయకులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★MS Office & Multimedia Teaching చేయుటకు Trainer (Full Time / Part Time) కావలెను. Monthly Salary Rs. 15,000/-. Vidyarthi Computers. Cell: 6309013619
NTW-6586

సమ్మర్ స్పెషల్ ఆఫర్

★ శ్రీశైలి బ్యూటి పార్లర్ Only అడ్మిషన్ ఫీ 2,000/- with సర్టిఫికెట్ ఫ్రీ, బ్యూటీషన్, మగ్గం వర్క్ కోర్స్ నేర్పించబడును. వెంటనే సంప్ర: Call Me: 9989060668.
NTW-15698

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

కేసీఆర్‌తోనే పరిపాలన సాధ్యం

మరిపెడ: కేసీఆర్‌తోనే పరిపాలన సాధ్యం. కాంగ్రెస్ పార్టీ చెప్పేదొకటి చేసేదొకటి. ప్రజలు కాంగ్రెస్ పార్టీపై విసుగుచెందారు. కేసీఆర్ పాలనలో రైతు సంక్షేమానికి అనేక చర్యలు తీసుకున్నారు. కేసీఆర్ రైతును రాజు చేశాడు. వరంగల్ సభకు గ్రామస్తులం స్వచ్ఛందంగా వెళ్తున్నం.

– శ్రీనివాస్, పార్టీ గ్రామ అధ్యక్షుడు, జల్లేపల్లి, తిరుమలాయపాలెం, ఖమ్మం

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోవడంలేదు

మరిపెడ: కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడం వల్లే భూగర్భ జలాలు పెరిగి రెండు పంటలు వేసుకోగలిగాం. రైతుబంధు, రైతు బీమా తీసుకువచ్చి ఆదుకున్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది. కాళేశ్వరం నీళ్లు రాకుండా అడ్డుకుంది. భూగర్భ జలాలు తగ్గి నీళ్లు లేక పంటలు ఎండిపోయాయి. రైతులను పట్టించుకోవడం లేదు.

– భూక్య బాలాజీ, పార్టీ నాయకుడు, పుట్టనితండా, రఘునాథపాలెం, ఖమ్మం

అబద్ధాలతో మభ్యపెడుతూ..

మరిపెడ: కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలతో ప్రజలను మభ్యపెడుతూ పరిపాలన చేస్తోంది. కాంగ్రెస్‌పై ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారు. సభకు పెద్ద సంఖ్యలో వెళ్లే వాహనాలే చెబుతున్నాయి. మళ్లీ కారే వస్తది. కేసీఆరే ముఖ్యమంత్రి అవుతారు.

– బానోత్ రామ, బీఆర్ఎస్ నాయకుడు, పడమటి తండా, ఖమ్మం

కేసీఆర్ ఎంతో మేలు చేశారు

కొత్తగూడ: కేసీఆర్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలతో ప్రజలకు ఎంతో మేలు చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదిన్నరలోనే ప్రజల్లో నమ్మకాన్ని కోల్పోయింది. రజతోత్సవ సభతో బీఆర్ఎస్ పార్టీ మరింత బలోపేతమైంది.

– లింగాల మల్లయ్య, పొగుళ్లపల్లి, కొత్తగూడ

బీఆర్ఎస్.. రైతు సంక్షేమ పార్టీ

డోర్నకల్: బీఆర్ఎస్.. రైతు సంక్షేమ పార్టీ. కేసీఆర్ సారు అన్నదాతలకు అండగా నిలిచింద్రు. తెలంగాణ అంటే కేసీఆర్. బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల్లో కేసీఆర్ ప్రసంగం వినేందుకు ఎల్కతుర్తికి వెళ్తున్నాను. కేసీఆర్ ఉద్యమాలు, పోరాటాలు ఫలితం తెలంగాణ రాష్ట్రం వచ్చింది. రైతులు మళ్లీ కేసీఆర్ పాలన కోరుకుంటున్నారు.

– గుగులోత్ బాలాజీ, చిమ్నా తండా

బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ కోసం..

డోర్నకల్: తెలంగాణ కోసమే బీఆర్ఎస్ పార్టీ పుట్టింది. కేసీఆర్ సబ్బండ వర్గాల అభ్యున్నతికి కృషి చేశారు. బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయం.

– భూక్యా పద్మ, డోర్నకల్

'డబుల్' ఇల్లు ఇప్పిస్తానని మోసం చేసిన వ్యకిపై కేసు

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 27 : డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు ఇప్పిస్తానని డబ్బులు తీసుకున్న వ్యక్తిపై పోలీసులు ఆదివారం కేసు నమోదు చేశారు. టౌన్ సీఐ దేవేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో నివసిస్తున్న డీ కృష్ణ కొంతకాలం క్రితం చిన్నగూడూరు మండల కేంద్రానికి చెందిన ధారాసింగ్ డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు ఇప్పిస్తానని పలు దఫాల్లో రూ.5లక్షల వరకు తీసుకున్నాడు. డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు ఇప్పించలేదని, డబ్బులు అడిగినా ఇవ్వడం లేదని బాధితుడు కృష్ణ ఫిర్యాదు చేశాడు. ధారాసింగ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వాలీబాల్ ఉచిత శిక్షణ ప్రారంభం

నర్సింహులపేట, ఏప్రిల్ 27: మండలంలోని జయపురం ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు రిటైర్డ్ పీఈటీ నెలకుర్తి వీరారెడ్డి ఆధ్వర్యంలో వాలీబాల్ ఉచిత శిక్షణ శిబిరం ఆదివారం ఎంఈఓ రామ్మోహన్‌రావు ప్రారంభించారు. ఎంఈఓ మాట్లాడుతూ వీరారెడ్డి నెలరోజులపాటు వాలీబాల్ ఉచిత శిక్షణ ఇప్పించడం అభినందనీయమన్నారు. ఇన్‌చార్జి డీఎస్‌వో ఓ జ్యోతి, ఇమ్మడి కృష్ణమూర్తి, ఖమ్మం జిల్లా బాల్ బ్యాడ్మింటన్ బాధ్యులు ఉప్పల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి ఉన్నారు.

మిత్రుడి కుటుంబానికి ఆర్థికసాయం

తొర్రూరు, ఏప్రిల్ 27: సూర్యాపేటలో ఇటీవల జరిగిన కారు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన గడ్డం రవీందర్ కుటుంబానికి స్నేహితులు ఆదివారం ఆర్థికసాయం అందించారు. విప్రో కంపెనీలో పనిచేస్తున్న స్నేహితులు మృతుడి కుటుంబానికి అండగా నిలిచారు. రూ.58వేలను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

ఇనుగుర్తి, ఏప్రిల్ 27: మండలంలోని చిన్ననాగారానికి చెందిన బత్తిపట్ల ఐలయ్య ఇటీవల వడదెబ్బకు గురై మృతిచెందాడు. బీఆర్ఎస్ డివిజన్ యూత్ అధ్యక్షుడు బండారు శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు 50కిలోల బియ్యం అందజేశారు. బైరు కొమురయ్య, మద్దెల సుధాకర్, మునిగంటి కుమార్, భూక్య లచ్చునాయక్, వడపెల్లి సందీప్, ఉడుత అనిల్‌యాదవ్, బైరు వినయ్‌గౌడ్, నిడిగంటి భిక్షపతి, పింగళి సంపత్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులు పుస్తక పఠనాన్ని పెంచుకోవాలి

ఇనుగుర్తి, ఏప్రిల్ 27: విద్యార్థులు పుస్తక పఠనాన్ని పెంచుకోవాలని డీఈఓ రవీందర్‌రెడ్డి అన్నారు. నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ (ఎన్ఎఫ్‌హెచ్‌సీ) ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని చీన్యతండా ప్రాథమిక పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వేసవి సెలవుల్లో విద్యార్థులపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఇంగ్లిష్ డిక్షనరీలు, గ్రామర్ పుస్తకాలు, స్వామి వివేకానంద పుస్తకాలు, క్రీడా సామగ్రి అందించారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు అశోక్, అదనపు డీఎంహెచ్‌వో శ్రీనివాస్, ఫౌండేషన్ మేనేజర్ జయకృష్ణ, సభ్యులు మోహన్, శంకర్, శీన్యాతండా మాజీ సర్పంచ్ జాటోత్ అరుణ హరిచంద్‌నాయక్, ఇస్రో శాస్త్రవేత్తలు మహేందర్, అనిల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ పాల్గొన్నారు.

అ 'పూర్వ' సమ్మేళనం

కేసముద్రం పాఠశాల 1999-2000 టెన్త్ బ్యాచ్ సిల్వర్ జూబ్లీ

కేసముద్రం/నెల్లికుదురు, ఏప్రిల్ 27: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం 1999-2000 విద్యాసంవత్సరం పదో తరగతి బ్యాచ్ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా జరిగాయి. 25ఏళ్ల తర్వాత కలుసుకోవడంతో వారు ఆత్మీయంగా పలకరించుకున్నారు. చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ఆనందంగా గడిపారు. నాటి గురువులను ఘనంగా సన్మానించారు. ఆట పాటలతో సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పట్ల కరుణాకర్, వడ్డెపల్లి రమేశ్, ఖాజాపాషా, నరేష్, బోడ శ్రీను, కాలేరు శిల్ప, శోభా, నళిని, రేణుక, సంధ్య, లక్ష్మి, శ్రీలత, అనిల్, ప్రతాప్, సంతోష్ ఉన్నారు. గురువులు ఉపేందర్‌రెడ్డి, నమ్మళ